విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 31, మార్చి 2023

ఉద్రిక్తల నడుమ ఉపాధి పనులపై గ్రామసభ

▶సిఐ ఆధ్వర్యంలో పోలీసుల రక్షణ

▶అధికారులతీరు పై మండిపడుతున్న ప్రజలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని గోరుమానుపల్లి గ్రామ పరిధిలో చేపట్టిన ఉపాధి పనులపై నిర్వహించిన గ్రామసభ ఉద్రిక్తల నడుమ ముగిసింది. గురువారం కోవెలకుంట్ల సీఐ ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల, సంజామల ఎస్ఐలు, పోలీసులు గ్రామానికి చేరుకుని గ్రామసభ నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడింది. గ్రామంలో ఇటీవల తలెత్తిన ఓ చిన్నపాటి సమస్యను పరిష్కరించలేక చేతులెత్తేసిన అధికారుల తీరు తర్వాత ఓ వ్యక్తిపై హత్యాయత్నం ఘటన నుండి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీస్ పికెట్ కొనసాగుతున్నది. అయినప్పటికీ ఏదో ఒక విషయంపై గ్రామంలో ఉద్రిక్తల పరంపర కొనసాగు తున్నది. గ్రామ పరిధిలో చేపట్టిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బృందాలు గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టాయి. ఉపాధి పనులలోభాగంగా పనులు, కూలీల చెల్లింపులు తదితర వాటిపై ఉపాధి కూలీలతో గ్రామసభ నిర్వహించ దానికి అధికారులు ఏర్పాటు చేశారు. ముందు రోజు ఉపాధి పనులపై గ్రామసభ అని టామ్ టామ్ వేయించకుండా కొత్త పింఛన్ల కోసం గ్రామసభ జరుగు తుందని గ్రామంలో దండోరా వేయించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిం చేలా అధికారులు దండోరా వేయించడం పై ప్రజలు విస్తూపోతున్నారు. దీంతోనే గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినట్లు ఆరోపణలు వెలు వెత్తుతున్నాయి. గ్రామంలో చేపట్టిన ఉపాధి పనులలో భారీగా అవినీతి జరిగిందని ఎంతోకాలంగా గ్రామ ఎంపీటీసీ పులి ప్రకాష్ రెడ్డి ఆరోపిస్తుండడంతోపాటు, మండల సమావేశంలో కూడా ఏపీఓతో వాగ్వివాదం కూడా జరిగింది. గ్రామ సభలో అవినీతితోపాటు,గ్రామంలో వేయించిన టాంటంపై ఎంపీటీసీ పులి ఎక్కడ నిలదీస్తాడోనని ఉపాధి అధికారులు భయపడే ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరి స్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. చిన్నపాటి గ్రామసభ కే సీఐ ఆధ్వర్యంలో ఎస్సైలు పోలీసుల రక్షణ వలయంలో నిర్వహించారంటే ఎలాంటి పరిస్థితి నెలకొందో ఇట్టే తెలిసిపోతున్నది.

ఎమ్మెల్యే టికెట్ ఎవరికిచ్చినా ఓకే

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ 2024లో అధిష్టానం నాకు గాని, మాజీ ఎమ్మెల్యేఐజయ్యకు గాని ఇరువురిలో ఎవరికి వచ్చిన నాకు సంతోషమే అని నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని స్థానిక చౌడేశ్వరి దేవి గుడి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి సిపిఎం పార్టీ కార్యాలయ శంకుస్థాపనకు ఎమ్మెల్యే ఆర్థర్, మాజీ ఎమ్మెల్యే ఐజయ్య ఇరువురు ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. ఇరువురు కరచాలనం చేసుకొని మాటామంతి చేసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే ఆర్థర్ మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు కాబట్టి ప్రజాస్వామ్యబద్ధంగా వైసీపీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా సంతోషమే అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు అయినప్పటి నుంచి ఇప్పటివరకు ఎవరు గెలిచి ఎమ్మెల్యే అయి ఉన్నప్పటికీ నియోజవర్గ ప్రశాంతత కొరకు ప్రజా సమస్యలపై స్పందిస్తూ నియోజవర్గం అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. కాబట్టి నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఎవరికీ వచ్చినప్పటికీ అందరం అంబేద్కర్ వారసులమే కాబట్టి మనస్పర్ధలు లేకుండా నియోజకవర్గ ప్రశాంతత కొరకు సహకరించుకొని ముందుకు వెళ్తామన్నారు.

హెడ్మాస్టర్, క్లర్క్ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని పారుమంచాల జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదవ తరగతి గత సంవత్సరంలో చదివి ఒక సబ్జెక్టు ఫెయిల్ అయిన మల్లె పోగు సతీష్ ఈ సంవత్సరం పాఠశాలలో సప్లిమెంటరీలో పదో తరగతి లో ఒక సబ్జెక్టు రాసుకునేందుకు ఎగ్జామ్ ఫీజు చెల్లించినాడు. స్కూల్ హెడ్ మాస్టర్ ఎగ్జామ్ ఫీజు కట్టలేదని విద్యార్థికి హాల్ టికెట్ రాలేదని పాఠశాల క్లర్కు కిరణ్ కుమారు హెడ్మాస్టర్ సువర్ణమ్మ తెలిపారు. విద్యార్థికి నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ విద్యార్థిని మనోవేదనకు గురిచేసిన హెడ్మాస్టర్ సువర్ణమ్మను, క్లర్కు కిరణ్ ను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ తాలూకా ఆర్గనైజింగ్ కార్యదర్శి దినేష్ సంబంధిత అధికారులను కోరారు. గురువారం పారుమంచాల గ్రామంలో విలేకరులతో వారు మాట్లాడుతూ సతీష్ కుమార్ పదవ తరగతి లో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయినాడు ఆ ఫెయిల్ అయిన జెక్టును రాసుకునేందుకు తన తోటి మిత్రులతో కలిసి పాఠశాలకు వెళ్లి పరీక్ష ఫీజు కట్టి రికార్డులో సైన్ చేసి వచ్చినాడు. కానీ పాఠశాల సిబ్బంది మాత్రం తాను రాలేదని అతడు ఎగ్జామ్ ఫీజు కట్టలేదని సాకులు చెబుతూ అతని హాల్ టికెట్ ను మంజూరు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారని వారు తెలిపారు. తక్షణమే పాఠశాల హెడ్మాస్టర్ పై అధికారులతో మాట్లాడి విద్యార్థిని పరీక్షలకు అనుమతించేలా చర్యలు చేపట్టాలని ,నిర్లక్ష్యం వహించిన క్లర్కు సతీష్ కుమార్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థికి న్యాయం జరగని పక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున డిఇఓ ఆఫీస్ ముందు ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారూ. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తాలూకా నాయకులు నాగేంద్ర, సాగర్ ,సూరి రాజేష్ దితరులు పాల్గొన్నారు.

సిపిఎం కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని స్థానిక చౌడేశ్వరి

దేవి గుడి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి సిపిఎం పార్టీ కార్యాలయానికి గురువారం ముఖ్యఅతిథిలుగా హాజరైన నియోజవర్గ ఎమ్మెల్యే ఆర్థర్, మాజీ ఎమ్మెల్యే ఐజయ, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రమేష్ కుమార్, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు రఘురాంమూర్తి హాజరై నూతన కార్యానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు, రైతు సంఘం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, కొణిదెల రాజు, నియోజవర్గ మండలాల కార్యదర్శిలు, పార్టీ సానుభూతి సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణం లోని నోబెల్ థియేటర్ సమీపంలో మేము సైతం స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు,ఎస్ఐ రమణయ్యలు గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసారన్నారు.అనంతరం ఎంపిపి,ఎస్ఐలను సంస్థ సభ్యులు ఘనంగా సన్మానించారు.అలాగే ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లను,పానకాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమం లో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు,ఏపిఎస్పి కానిస్టేబులు రంజిత్‌కుమార్, బిసి సంఘం నాయకులు లక్ష్మినారాయణగౌడ్,కండక్టర్ పీరయ్య, నరసింహులు,సుబ్బరాయుడు,సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుబ్బారెడ్డి,రాజ్‌కుమార్, రాజేంద్ర,నరసింహ, మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేసిన మాజీ సర్పంచ్

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణంలోని మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి కార్యాలయంలో ఖాజీవాడ కు చెందిన జట్కా ఇబ్రహీం కుమారుడు జట్కాబషీర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఎలాంటి పని చేసుకోలేక కుటుంబం ఆర్థిక ఇబ్బంది పడుతుండగా బషీర్ కుటుంబానికి బిసి రాజారెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే బషీర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్కమ్ స్టూడియో అల్తాఫ్, టిప్ టాప్ కలాం,రాయలసీమ సలాం, హాజీ, అను, జహీర్, గుండం విజయ నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నిఘంటువులు పంపిణీ

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు పట్టణంలోని సరస్వతి శిశు మందిరం ప్రాథమిక పాఠశాల నందు గురువారం శ్రీరామనవమి మరియు విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించడం జరిగింది.కమిటీ సభ్యులు కోటి రెడ్డి సరస్వతీ మాతకు పూజ చేయడం జరిగింది. అలాగే పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు మారం రవికుమార్ భరతమాతకు, పాఠశాల కార్యదర్శి రాఘవ రావు శ్రీరాముడికి పూజ చేయడం జరిగింది. మారం రవికుమార్ కమిటీ సభ్యులైన బాలయ్య, కృష్ణార్జున రెడ్డి, సురేష్,శ్రీమతి లక్ష్మీ సుధాకు సన్మానం చేయడం జరిగింది. రవికుమార్ విద్యార్థులందరికీ నిఘంటువులు ప్రధానం చేయడం జరిగింది. కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు, ప్రధాన ఆచార్యులు,విద్యార్థులు కలిసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఎమ్మెల్యే చొరవతో హమాలీల సమస్య పరిష్కారం

విశాలాంధ్ర - నంద్యాల : రైల్వే వాగన్ల ద్వారా వచ్చే ధాన్యం నేరుగా సెంట్రల్ వేర్ హౌజ్ గొడౌన్ చేరేదని, ఈ మధ్యకాలంలో ప్రైవేటు గోడౌన్లలో ధాన్యం

నిలిపే ప్రక్రియ మొదలుపెట్టి పూర్తిగా సిడబ్ల్యుసి గోడౌన్ కు రాకపోవడంతో హమాలీలు ఇబ్బంది పడిన పరిస్థితి నెలకొన్నది. నంద్యాల పట్టణంలోని సిడబ్ల్యుసి గోడౌన్లో పనిచేసే హమాలీలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను గతంలో ఎమ్మెల్యేకు విన్నవించడం జరిగింది. నాడు ఎమ్మెల్యే హమాలీల సమస్యను పరిష్కారం చేస్తానని తగు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సంబంధిత అధికారులతో సంప్రదించి సమస్యను పరిష్కరించడం జరిగింది. సిడబ్ల్యుసి హమలీల సమస్య పరిష్కారం కావడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తూ గురువారం స్థానిక ఎమ్మెల్యే గృహంలో ఎమ్మెల్యేను కలసి ప్రత్యేక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా హమాలీలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు గజమాల వేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

బైక్ ట్రాక్టర్‌ను ఢీకొని యువకులు మృతి

విశాలాంధ్ర - నందికొట్కూరు : నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు సమీపంలో కర్నూలు గుంటూరు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ ఒక ట్రాక్టర్ ను ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా మరొక యువకుడు తీవ్రంగా గాయపడి మృత్యువుతో పోరాడుతున్న ఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. నందికొట్కూరు పట్టణం పగిడ్యాల రోడ్డు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నగర్ కు చెందిన ముగ్గురు యువకులు దీవక్, జనార్దన్ లు నందికొట్కూరు నుండి కర్నూలుకు తమ స్నేహితుడు మధును వదిలి రావడానికి ఏపీ 21 సి హెచ్ 5910 బైక్ పై వెళు తున్నారు.ఈ క్రమంలో బ్రాహ్మణకొట్కూరు గ్రామం దాటినా తరువాత ముందుగా వెళ్తున్న ట్రాక్టర్ ను ఢీకొని ప్రమాదవ శాత్తు బైక్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో జనార్దన్ (23), దీపక్ (22) లు అక్కడికక్కడే మృతి చెందగా మధు (22) అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న బ్రాహ్మణకొట్కూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన మధును కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.మృతి చెందిన వారి మృత దేహాలను నందికొట్కూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. యువకుల కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఓబులేష్ తెలిపారు.

కండలు కరిగినా... కుండలు కాలవు

▶మట్టి కోసం అష్ట కష్టాలు

▶అర కొరగా కుండల తయారీ

▶ప్లాస్టిక్ వైపు ప్రజల చూపు

▶కుండలు అమ్ముడు పోక అల్లాడుతున్న వైనం

విశాలాంధ్ర - రుద్రవరం మట్టిలో పుట్టి మట్టిలో పెరిగి మట్టినే నమ్ముకుని పితురులు చూపిన తోవలో నడుస్తూ వారి జీవనాధారం కుండలే అని బలంగా నమ్మిన గ్రామాలలో ఆయకట్టులలో ఒకరుగా పిలువబడే వారే కుమ్మరులు. నాడు కుమ్మరులు తయారు చేసే కుండలను పల్లెల్లో పట్టణాలలోని ప్రజలుకొని వేసవిలో నాలుగు మాసాలు ఆరోగ్యకరమైన చల్లని కుండనీరు త్రాగేవారు. దీంతో కుమ్మరులు ఆనందంగా సుఖ సంతోషాలతో జీవించేవారు. నేడు అందుకు విరుద్ధంగా కుండల తయారీకి పిడికెడు జిగురు మట్టి కోసం కుమ్మరులు అష్ట కష్టాలు పడుతున్న గ్రామాలు ఎన్నో. మండలంలోని రుద్రవరం తో పాటు చిన్న కంబలూరు ,కోటకొండ ,పెద్ద కంబలూరు ,పందిల్ల పల్లె ,ఎల్లా వత్తుల, శ్రీరంగాపురం ,నరసాపురం తదితర గ్రామాలలో మట్టిని నమ్ముకుని తమ కండలను కరిగించి కుండలను తయారు చేసి వాటిని కాల్చి ప్రజలకు అమ్మి వచ్చిన డబ్బుతో వారి భార్య పిల్లలను పోషించుకుంటూ పిల్లలను బడులకు పంపుకుంటున్న కుటుంబాలు దాదాపు 150 పైగానే ఉన్నాయి. ప్రస్తుతం కొందరు ఆశపరులు కుండల తయారీకి వాడే మట్టి ప్రాంతాలను చెరువులను ఆక్రమించుకోవడంతో కుమ్మరులు పిడికెడు మట్టి కోసం పక్క గ్రామాలకు వెళ్లక తప్పలేదు. పక్క గ్రామాలలోని చెరువులలో దొరికిన అరకొర మట్టితో తమ కండలు కరిగేలా తయారు చేసిన కుండలను తీసుకొని అమ్ముకోవడానికి పోతే ప్లాస్టిక్ వస్తువుల వైపు ప్రజలు మొగ్గు చూపడంతో ఒక్క కుండను కొనే దిక్కు లేక తమ భార్య పిల్లల ఆకలి తీర్చేందుకు ఇంటిలో కుండ కాలనీ సందర్భాలు ఎన్నో ఉన్నాయని పలువురు కుమ్మరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేటి ప్రభుత్వాలు కొందరికి భరోసా, మరికొందరికి ఆసరా, ఇంకొందరికి తోడును కల్పించి ఆదుకుంటున్నాయి. కుమ్మరులను మాత్రం మర్చిపోయారు అంటున్నారు. ఆర్థికంగా వెనుకబడిపోయిన కుమ్మరులను ప్రభుత్వాలు గుర్తించి ఆదుకోవాలని పలువురు కుమ్మరులు కోరుతున్నారు.

కుమ్మరులను ఆదుకోవాలి : కుమ్మరి బాలన్న చిన్నకంబలూరు

ప్రభుత్వము ఏదో రకంగా అందరికీ సహాయం చేస్తుంది.కుండల వ్యాపారం జ రగక ఇబ్బందులు పడుతున్న మమ్మల్ని గుర్తించి ప్రభుత్వం సహాయం చేయాలి.

మల్లెంపల్లి గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత

విశాలాంధ్ర - డోన్ రూరల్: మండలంలోని మల్లంపల్లె గ్రామంలో

శ్రీరామనవమి పండగపూట టీడీపీ వైసిపి వర్గీయులు భాహాభాహికి దిగారు. ఒక వ్యక్తికి ఇవ్వాల్సిన కూలి విషయంలో తలెత్తిన వివాదం చిలికి చిలికి గాలి వానగా మారి టిడిపి వైసిపి వర్గీయుల మధ్య గొడవకు దారి తీసింది. ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని కొట్టుకుంటున్నారని సమాచారంతో టిడిపి వైసిపి వర్గీయులు గుంపులు గుంపులుగా చేరి ఒకరిపై ఒకరు దాడులు ప్రతి దాడులు చేసుకున్నారు. గొడవలు చేసుకుని గాయాల పాలైన ఇరువర్గీయులను డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కొరకు కర్నూలు తరలించినట్లు సమాచారం. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో ఇలా ఒక్కసారిగా టిడిపి వైసిపి వర్గీయులు గొడవకు దిగడంతో గ్రామస్తులు ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయాందోళనలు చెందుతున్నారు.

విద్యార్థులకు స్కాలర్షిప్‌ల పంపిణీ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం పౌజియ కరీం ఫౌండేషన్ ద్వారా ఉర్దూ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ ఆసియా మారూఫ్,ఎస్సై హుస్సేన్ భాష,ఫౌండేషన్ సెక్రటరీ అబ్దుల్ ఆలిం స్కాలర్షిప్ల, అధ్యాపకు లకు గౌరవ వేతనాలు పంపిణీ చేశారు. విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు వందమంది విద్యార్థులకు స్కాలర్షిప్లు, అధ్యాపకులకు రూ.4లక్షలు గౌరవ వేతనము ఫౌండేషన్ ద్వారా ఎం ఏ.కరీం పంపిణీ చేశారు. వైసీపీ నాయకులు వరాల మాలిక్, షఫీవుల్లా, శాలి పైల్వాన్, పాల్గొన్నారు.

నేడు వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : వైయస్సార్ ఆసరా మూడో విడత పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు వైఎస్ఆర్సిపి మండల నాయకులు జంగాల పెద్దన్న తెలిపారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఉదయం10-30 గంటలకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే తోగుర్ ఆర్థర్ ముఖ్య అతిథిగా పాల్గొని పొదుపు సంఘాల మహిళలకు ప్రభుత్వం నుంచి మంచిరైన ఆసరా చెక్కులను అందజేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలలోని పొదుపు సంఘాల మహిళలు, వైఎస్ఆర్సిపి నాయకులు, అధికారులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

అనుమానస్పదనంగా వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : దుద్యాల రోడ్డు సమీపంలో అనుమానాస్పార్తి మృత దేహం లభించింది. ఈ గుర్తు తెలియని వ్యక్తి ఎలా మృతి చెందాడు ఎన్నో ఆరోపణలు వెల్లెత్తుతున్నాయి. కక్షల కార్పొన్యాలతోటే, యువకులు మద్యం సేవించి అక్రమ సంబంధాల కారణాల వల్ల జరిగిన సంఘటన అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. లేకపోతే ఫారెస్టర్ అధికారుల పర్మిషన్ లేకుండా అడవి జంతువుల్ని చంపడానికి పెట్టిన కరెంటు వలన మృతి చెందాడని సందేహం మొదలైంది. లేకపోతే మద్యం బాబులు ఎక్కడపడితే అక్కడ కక్షలతో కుట్రలతో కడుపులో పెట్టుకొని మద్యం మత్తులో ఇద్దరు లేక ముగ్గురు కలిసి బండరాళ్లతో కొట్టి సీసాలతో పొడిచి, చంపేశారని ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఊరి బయట గ్రూపులు గ్రూపులుగా మద్యం సేవించి యువకులని అదుపులోకి తీసుకొని కఠినమైన శిక్షలు వేస్తే తప్ప ఇలాంటి కక్షాకార్పణ్యాలకు, మద్యం మత్తులో మనుషులను చంపే రాక్షసులని అదుపులోకి తీసుకోవచ్చు అని ప్రజలు చర్చికుంటున్నారు.

అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

నంద్యాల : నంద్యాల పట్టణం సంజీవ నగర్ కోదండ రామాలయంలో గురు వారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. స్థానిక కోదండ రామాలయంలో భగవత్ సేవా సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవం శాస్త్రక్తంగా, వేద పండితులు మంగళ వాయిద్యాల మధ్య మంత్రోచ్ఛారణాలతో సీతారాముల కళ్యాణాన్ని జరిపించారు. సేవసమాజ్ సభ్యులు సూరయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. స్థానిక కోదండ రామాల యంలో, సర్వాయిపల్లె, హరివరం గ్రామాల్లోని సీతారాముల కల్యాణోత్సవం శాస్త్రక్తంగా, వేద పండితులు మంగళ వాయిద్యాల మధ్య మంత్రోచ్ఛారణాలతో సీతారాముల కళ్యాణాన్ని జరిపించారు. ఉయ్యాలవాడ గ్రామం లో స్వామివారి కల్యాణానికి గ్రామ ఉపసర్పంచ్ భారతి, ఈశ్వర్ రెడ్డి దంపతులు, రమేష్ స్రవంతిదంపతులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, మంగలి సూత్రం అందజే శారు.వేదపండితులు సీతారాముల వధూవరులను అలంకరించి నేత్రానంద ంగా వివాహం నిర్వహించారు.భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

కొలిమిగుండ్ల : మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను గురువారం భక్తులు ప్రజలు ఘనంగా నిర్వహించారు. మరి కొన్ని గ్రామాలలో పల్లకిలో శ్రీసీతారాముల విగ్రహాలను చిత్రపటంలతో భక్తిశ్రద్ధలతో మంగళ వాయిద్యా లతో గ్రామో త్సవం చేశారు. మీర్జాపురం,పెట్నికోట, మదనంతపురం, చింతల యపల్లి, అంకిరెడ్డిపల్లి, కనకాద్రి పల్లి, ఇటిక్యాల, కొలిమిగుండ్ల తిమ్మనాయు నిపేట, ఎర్రగుడి, నందిపాడు గ్రామాలలో భక్తిశ్రద్ధలతో నవమి వేడుకలను జరుపుకు న్నారు. కొన్ని గ్రామాలలో విచ్చేసినభక్తులకు అన్నదానం గావించారు.

చాగలమర్రి : మండలంలో శ్రీరామనవమి వేడుకలు మిన్నంటాయి.గురువారం గ్రామగ్రామాన వెలసిన రామాలయాలలో సీతారా ముల కళ్యాణ మహోత్స వాలు అత్యంత వైభవంగా జరిగాయి.పట్టణంలో ప్రధానంగా బసవన్నకట్ట కోదండ రామాలయం,భూమానగర్ రామాలయం, రామాలయాలలో కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది.స్థానిక మల్లెంవీధిలోని రామాలయంలో ఆహో భిళ ఆలయ వేదపండితులు పణిరాఘవచార్యులు ఆధ్వర్యంలో వివాహ ప్రధాన హోమం శాస్త్రోక్తంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

బనగానపల్లె : మండల కేంద్రం బనగానపల్లె, యాగంటి పల్లె, మిట్టపల్లి, టంగుటూరు,తదితర గ్రామాల్లో గురువారం సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణోత్సవాన్ని శాస్త్రో క్తంగా మంగ ళ వాయిద్యాలు, మంత్రోచ్ఛారణాలతో వేద పండితులు సీతారాముల కళ్యా ణాన్ని ఘనంగా నిర్వహించారు. మిట్టపల్లి గ్రామం నందు రిటైర్డ్ రోడ్ అండ్ బిల్డింగ్ ఈఎన సి శివారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం వేడుకలు ఘనంగా జరిగాయి.సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఆళ్లగడ్డ : పట్టణంలో శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా రామాలయాలు భక్తులతో పోటెత్తాయి స్థానిక కోదండ రామాలయంలో గురువారం శ్రీరామన వమిని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులందరికీఅన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

అహోబిలంలో : అహోబిల మఠంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీదేవి, భూదేవి, ప్రహ్లాద వరద స్వామి లను దిగువ ఆలయం నుండి అహోబిల మఠంకు తీసుకొని వచ్చారు. మఠంలో ఉన్న సీతారామ లక్ష్మణ సమేత ఉత్సవ విగ్రహం లకు ఉదయం నవకలశ తిరుమంజనం జరిగింది. సాయంత్రం ప్రహ్లాద వరద స్వామికి ప్రత్యేక అలంకరణలో ప్రత్యేక పూజ మరియు ఉత్సవం నిర్వహించారు. అనంతరం కళ్యాణాన్ని నిర్వహించారు.

అవుకు : శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మండలంలోని రామాల యాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. మండలంలోని గుండ్ల సింగవరం గ్రామంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవానికి బనగానపల్లి శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి, జయమ్మ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగంపేట కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.అవుకు పట్టణంలోని కుమ్మరిదిడ్డి, మండపం వీధి, కొండమీది వీధి, తెలుగు పేట, బుడగ జంగాల కాలనీ,మార్కెట్ వీధులలో ఉన్న రామాలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు పానక వందేరం చేశారు.ఈ కార్యక్రమంలో కాటసాని తిరుపాలరెడ్డి, చల్లా చైతన్య రెడ్డి, మేడం సతీష్, మేడం రవిశంకర్, సన్నిధి శ్రీనివాసులు, అశ్వర్ధ నారాయణ, పెండేకంటి సాయి ప్రసాద్, సన్నిధి చంద్రశేఖర్, గూటూరు సుదర్శనం, ఎక్కలూరు సత్యమయ్య, సన్నిధి సుధాకర్, గూటూరు శివ భక్తులు పాల్గొన్నారు.

మహనంది : మహానంది క్షేత్రంలో వెలసిన సీతా రామ, లక్ష్మణ హనుమం త్సమేత స్వామి వారికిమహానంది క్షేత్రంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి చైర్మన్ మహేశ్వర్ రెడ్డిల, ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కళ్యాణ మహో త్సవం వైభవంగా జరిగింది.ధర్మ కర్తలు గంగిశెట్టి మల్లికార్జున రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ నాగ భూపాల్ రెడ్డి, రామతులసమ్మ, భూసాకని వెంకటేశ్వర్లు వీరభద్రుడు.దేవస్థానం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



Change of Name

I MUSANI SHEETAMMA W/o MUSANI CHANDRASEKHARA REDDY (old name), H. No. 2-118, Main Road, OC Colony, Uyyalawada village, Uyyalawada - 518155, Nandyal Dist. A. P. hereby state that I have changed my name MUSANI SHEETAMMA W/o MUSANI CHANDRASEKHARA REDDY (old name) TO MUSANI SEETHAMMA W/o MUSANI CHANDRA SEKHAR REDDY (new name) and known as MUSANI SEETHAMMA W/o MUSANI CHANDRA SEKHAR REDDY.

Change of Name

I MUSANI CHANDRA SEKHARA REDDY (old name) S/o MUSANI SUBBA REDDY, H. No. 2-118, Main Road, OC Colony, Uyyalawada village, Uyyalawada - 518155, Nandyal Dist. A. P. hereby state that I have changed my name MUSANI CHANDRA SEKHARA REDDY (old name) TO MUSANI CHANDRA SEKHAR REDDY (new name) and known as MUSANI CHANDRA SEKHAR REDDY.

ఎమ్మెల్యే పై జరుగుతున్న దాడులు,విమర్శలను ఖండిస్తున్నాం

విశాలాంధ్ర - కర్నూలు : తాను ఎక్కడ క్రాస్ వోటింగ్ చేయలేదని క్రాస్ వోటింగ్ చేయాల్సిన అవసరం తనకు లేదని ఎమ్మెల్యే వివరణ ఇచ్చిన గాని. తనపై వస్తున్న కథనాలు అవాస్తవమని పేర్కొన్న గాని. పార్టీ ఇచ్చిన కోడి ప్రకారమే తాను ఓటు వేయడం జరిగిందని చెప్పినా గానీ ఒక దళిత అయిన మహిళా ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేయడం చాలా దుర్మార్గమని డిహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఒక దళిత మహిళ ఎమ్మెల్యే కాబట్టే చులకనగా చూస్తున్నారని ఆయన వ్యాఖ్యాని ంచారు. ఆమె కార్యాలయం పై దాడి చేయడం ఆమెపై అవమానక రంగా మాట్లాడడం చాలా దుర్మార్గమన్నారు. దళితులు మైనార్టీ మహిళల ఓట్ల పైన గెలిచి అధికారంలోకి వచ్చినటువంటి వైసీపీ ప్రభుత్వం ఇప్పటికైనా దళితులపై మహిళలపై గౌరవం ఉండేలా చూడాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా దళితులు దళిత మహిళలు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని లేని పక్షంలో భవిష్యత్తులో దళిత హక్కుల పోరాట ఆధ్వర్యంలో కలిసొచ్చే దళిత ప్రజా సంఘాలను కలుపుకొని కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హె చ్చరించారు

ఉపాధ్యాయులు యూనిఫెడ్ సర్వీస్ రూల్స్‌లో సవరణలు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మునిసిపల్ ఉపాధ్యాయులు యూనిఫెడ్ సర్వీస్ రూల్స్‌లో సవరణలు చేయాలని గురువారం స్థానిక నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో ముఖ్యులతో ఏర్పాటు చేసిన సమావేశములో ఎస్టియు సీనియర్ ఉపాధ్యాయులు లోక్య నాయక్,ప్రహల్లాద, ఉరుకుందప్ప,వీరచంద్రయాదవ్ పలువురు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయు లకు జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలని,జిల్లా యూనిట్ గా కార్పొరేషన్ మరియు మునిసిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు జరిగే, బదిలీల్లో ఉపాధ్యాయులు కార్పొరేషన్,మునిసిపాలిటీ కోరుకునే స్వేచ్ఛ కల్పించాలని, మునిసిపల్ ఉపాధ్యాయులకు ప్రత్యేక ఎంఇఓ ,డిప్యూటీ డీఈఓ పోస్టులు మంజూరు చేయాలని కోరారు.పండిత ప్రమోషన్ లో ఎం.ఏ పూర్తి చేసిన వారికి అవకాశం ఇవ్వాలని,నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలలో మున్సిపల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని,కార్పొరేషన్లకు మున్సిపాలిటీలకు సపరేట్ రూల్స్ ఉన్నాయన్నారు. రెండిటికీ ఒకే రూల్స్ ఉండే విధంగా సవరణ జరగాలని,జిఓ నెంబర్ 939 ప్రకారం జూనియర్ లెక్చరర్స్ పోస్టులు ప్రమోషన్ లో మునిసిపల్ టీచర్స్ కూడా కేటాయించాలని, మున్సిపల్ పాఠశాలల్లో బోధ నేతర సిబ్బందిని ఇవ్వాలి,ప్రమోషన్లు హెడ్మాస్టర్‌ల వరకు మాత్రమే వస్తున్నాయన్నారు. వాటి పరిధి పెంచాలని,మునిసిపల్ ఉన్నత పాఠశాలలో 500రోల్ దాటిన చోట 02 ప్రారంభించాలని, రోల్ తగ్గట్టు పోస్టులు సంక్షన్ చేయాలని,నూతన విద్య విధానం పట్టణ ప్రాంతాల్లో మినయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఎస్టీయూ నాయకులు సుధాకర్,జాన్ విక్టర్,రాజా సతీష్,కల్యాణి,అపర్ణ,శ్వేత బాయి, పరిమళ,సువేదమ్మ, సువర్ణ,ముంతాజ్ బేగం, పాల్గొన్నారు.

నందికొట్కూరు బస్సును హొళగుంద వరకు నడపండి

విశాలాంధ్ర - హొళగుంద : నందికొట్కూరు డిపో నుండి గత 30 సంవత్సరాలుగ హొళగుంద వరకు బస్సు నడిచేదని అయితే అధికారులు ఏకపక్ష నిర్ణయంతో బస్సును నిలిపివేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని సర్పంచులు కురువ చాముండేశ్వరి డీఎస్ హే సానుల్లా గ్రామ పెద్దలు సిద్దన్న గౌడ్ షరీఫ్ సాబ్ దేవేంద్రప్ప మల్లికార్జున చిదానంద గురువారం ఆరోపించారు. జిల్లా కేంద్రానికి నడిచే బస్సు ఉండడం వల్ల ప్రజలు రైతులు విద్యార్థులకు ఎంతో అనుకూలంగా ఉండేదని అలాగే దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి, ఎల్లార్తి శిక్షావలి శేషావలి దర్శనాల కోసం వచ్చే భక్తుల రాకపోకలకు ఎంతో అనుకూలంగా ఉండేదని అన్నారు. బస్సులు ఏకాయేకిగా నిలిపివేయడం వల్ల ప్రజలు విద్యార్థులు రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వాపోయారు 37నుండి బస్సు సర్వీసుకు అలవాటు పడిన ప్రజలు బస్సు లేక తీవ్ర ఇక్కట్లకు పాలవుతున్నారని వాపోయారు. సంబంధిత డిపో మేనేజర్ చర్యలు తీసుకొని బస్సు సర్వీసును వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులుగా వేణుగోపాల్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రైవేట్ ఒకేషనల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులుగా కొంకతి వేణుగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కర్నూలు పట్టణంలోని స్థానిక మౌర్య ఇన్ హోటల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రైవేట్ ఒకేషనల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కొంకతి వేణుగోపాల్ మాట్లాడుతూ ఒకేషనల్ కళాశాలల సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.

క్రీడలు ఆరోగ్యకరం

విశాలాంధ్ర - కర్నూలు : నేతాజి సుభాష్ చంద్రబోస్ ఆవశ్య విద్యాలయంలో గురువారం ఉదయం ఓటీఫ్ అంతర్జాతీయ సహాయ సంస్థ, కెనడా వారి ఆర్థిక సహాయంతో"స్ప్రెడ్ "సంస్థ వారి ఆధ్వర్యంలో వసతి గృహ విద్యార్థిని, విద్యార్థులకు ఆటలు, క్రీడాసామాగ్రిణి ఉచితంగా పంపిణి చేయడమైనది. జరిగిన కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా హాజరైన, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, జిల్లా మాజీ స్త్రీ శిశువు సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి "జుబేదా బేగమ్ "మాట్లాడుతూ విద్యాతోపాటు ఆటలు, క్రీడల ప్రాముఖ్యన్ని వివరించారు. జిల్లా జూవినల్ వెలిఫర్ ఆఫీసర్ శ్రీ పి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి మంచిదని క్రీడల ప్రధ్యాన్యతను వివరించారు. స్ప్రెడ్ కార్యదర్శి ప్రసాద్ ఉపాధక్షుడు జి. పుల్లయ్య, కోశాధికారి టి. శ్రీనివాసులు, జిల్లా చైల్డ్ వెలఫైర్ కమిటీ మెంబెర్ శ్రీ. మధుక్రిష్ణ, నిర్వకులు వెంకట శివుడు,సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంకు థ్యాంకు చెబుదాం

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : వాల్మీకును ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు థ్యాంకు చెబుదామని వైయస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. ఏప్రిల్ 2న కర్నూలు నగరంలోని గౌరి గోపాల్ హాస్పిటల్ సర్కిల్‌లో జరగనున్న వాల్మీకుల మహా ప్రదర్శనకు చేపట్టాల్సిన ఏర్పాట్లను గురువారం బి.వై. రామయ్య పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఆదివారం కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి వాల్మీకులు వేలాదిమంది తరలి వస్తారని, వచ్చిన వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి గౌరి గోపాల్ హాస్పిటల్ సర్కిల్ వద్ద ఉన్న వాల్మీకి విగ్రహం వరకు కాలినడకన వచ్చి, అనంతరం సభ జరుగుతుందన్నారు. ఈ సభకు కార్మిక మంత్రి గుమ్మనూరు జయరాంతో పాటు వాల్మీకి సామాజిక వర్గ ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నేతలంతా హాజరవుతారని తెలిపారు. త్వరలోనే అది సాకారం కాబోతుందన్నారు. నాడు చంద్రబాబు ఓటు బ్యాం కు రాజకీయాలు చేశారని, నామమాత్రపు తీర్మానం చేసి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. నేడు జగన్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, అందుకే ఆయనకు మద్దతుగా వాల్మీకులంతా థ్యాంకు చెబుతూ తమ సత్తాను చూపిస్తామని అన్నారు. విద్యాసాగర్, భానుప్రకాశ్ పాల్గొన్నారు.

ముస్తాబోతున్న పోతులింగేశ్వర స్వామి ఆలయం

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని గజ్జిహళ్లి పోతులింగేశ్వర స్వామి ఆలయం రథోత్సవం సందర్భంగా అన్ని హంగులతో మాజీ జెడ్పిటిసి సభ్యుడు గజ్జిహళ్లి తిమ్మారెడ్డి భక్తులు ముస్తాబు చేశారు. స్వామివారి రథోత్సవ కార్యక్రమాలు వచ్చేనెల ఐదో తేదీన పల్లకి ఉత్సవం ఆరో తేదీన సాయంత్రం ఐదున్నర గంటలకు స్వామి వారి రథోత్సవం వైభవంగా లాగుతారని ఆలయ మాజీ జెడ్పిటిసి సభ్యుడు గజ్జహళ్లి తిమ్మారెడ్డి సర్పంచ్ నాగమ్మ మండల ఉపాధ్యక్షురాలు మహాదేవమ్మ తెలిపారు. రథోత్సవం సందర్భంగా భక్తులకు మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు రథోత్సవములు ఎలాంటి ఘర్షణం జరగకుండా భారీ పోలీసు బందు నిర్వహిస్తామని ఎస్ఐ అబ్దుల్ జహీర్ పేర్కొన్నారు.

గుడిసె దగ్ధం - 5లక్షలు ఆస్తి నష్టం

విశాలాంధ్ర - మంత్రాలయం : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని మాధవరం గ్రామంలో గురువారం బోయ బుగ్గల నరసన్న అనే రైతు గుడిసె దగ్ధమై 5లక్షలు ఆస్తి నష్టం జరిగిన సంఘటన చోటుచేసుకుంది. శ్రీరామనవమి లో భాగంగా బోయ బుగ్గల నరసన్న గుడిసెలో దీపం వెలిగించారు. ఆ గుడిసెలో సుమారుగా 2 లక్షలు విలువ చేసే పత్తిని నిల్వ ఉంచారు. రామ మందిరానికి వాళ్లు వెళ్లి రాగా అంత లోపలే గుడిసెలో నుంచి పొగలు రావడం జరిగింది, గమనించిన చుట్టుపక్కల వారు బకెట్లతో నీళ్లు పోసి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ కిరణ్ బాబు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చి మంటలు ఆర్పారు. అంతలోపే గుడిసెలో నిలువునటు వంటి ధాన్యాలు అలాగే నగదు బంగారు అలాగే ఇంటి ముందు ఉంచినటు వంటి బైకు తో సహా అన్ని కాలిపోయాయి. నష్టపోయిన టువంటి రైతు బొగ్గుల నరసన్నను ఆదుకోవాలని రైతు కన్నీటి పర్వతమయ్యాడు తనను ఆదుకోవాలని బోరున ఏడ్చాడు.

అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర - వెల్దుర్తి : వెల్దుర్తిలోని ప్రసిద్ధి కాంచిన శ్రీ రామ దేవాలయంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకొని సీతారాముని కళ్యాణం వైభవంగా జరిగాయి వేద పండితులు రాఘవయ్య సోదరులు మంగళ వాయిద్యాలు వేదమంత్రాల మధ్య సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు పట్టణములోని దేవుని భక్తులు దేవునికి మొక్కుబడులు పట్టుబస్త్రాలు మంగళ సూత్రాలు కానుకలుగా సమర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు పిల్లలు కన్నుల పండుగ తిలకించారు.

కర్నూల్ లీగల్ : 41 వ వార్డ్ వీకర్ సెక్షన్ కాలని,ఎన్టీఆర్ నగర్ లలో రాముల వారి కళ్యాణ మహోత్సవల లో పాల్గొన్న పాణ్యం నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు గౌరు చరిత రెడ్డి ఆమె మాట్లాడుతూ ప్రజలకు శ్రీరాముని పండుగ సందర్భంగా కళ్యాణ్ మహోత్సవం ఘనంగా నిర్వహించారు ప్రజలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కళ్యాణి మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కే పార్వతమ్మ,41 వ వార్డ్ ఇంచార్జి కృష్ణవేనమ్మ,అర్బన్ వార్డ్ యువ నాయకులు జనార్ధన్ ఆచారి,నియోజకవర్గ తెలుగు లయువత అధ్యక్షుడు గంగాధర్ గౌడ్,బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, పాల్గొన్నారు.

హాలహర్వి : మండల మండల పరిధిలో ఉన్నగూళ్యం గ్రామంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు జరుపుకున్నారు ఉదయం 6 గంటల నుండి సీతా రాములవారికి ప్రత్యేకమైన పూజల నిర్వహించి తదుపరి పురుషోత్తమా చారి బ్రాహ్మణుడి చేత సీతారాముల కళ్యాణము వైభవంగా మేళ తాళాలతో వేదమంత్రాలతో సీతారాముల కళ్యాణం ఉత్సవం జరిపించారు. ఆలయ కమిటీ పూజారి గ్రామ పెద్దలు సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.

క్రిష్ణగిరి : మండల పరిధిలోని టీ.గోకులపాడు,చుంచుఎర్రగుడి శోభకృత్ నామ సంవత్సర మాఘమాస శుద్ధ నవమి పర్వదినం పురస్కరించుకొని మధ్యాహ్నం 12 గంటలకు సీతారాముల కళ్యాణం మహోత్సవం మంగళ వాయిద్యాలు మంత్రోచ్చరణాలతో వేద పండితులు ఆలయ కర్తలు, భక్తులు,ప్రజలు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కళ్యాణం మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు ప్రజలు హాజరై కన్నుల పండుగగా తిలకించారు. చుంచు ఎర్రగుడి గ్రామంలో లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా సీతారాముల కళ్యాణం,గోగులపాడు గ్రామంలో సాయంకాలం వృషభాలకు బండలాగుడు పోటీలు ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వృషభల రైతులకు మొదటి బహుమతిగా 40 వేలు దాత తెలుగు మల్లు, రెండవ బహుమతి 30వేలు దాత ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి, మూడో బహుమతి 20వేలు దాత పూల రాజు,నాలుగో బహుమతి 10 వేలు దాత నీలకంఠం ఐదవ బహుమతి 5వేలు దాత వాలంటరీలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నగదును అందజేశారు. గ్రామంలో రెండు రోజుల నుండి బోగోలి సోమేశ్ రెడ్డి బ్రదర్స్ నిత్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈరోజు రాత్రి భవాని శీను పడక శీను డ్రామా సాంస్కృతి కార్యక్రమాలు ఉంటాయి. నేడు గ్రామంలో ప్రభ ఊరేగింపు తరలి గ్రామ పెద్దలు తెలిపారు.

హొళగుంద : హొళగుంద పంచాయితీలోని శ్రీరాంనగర్ లో గురువారం శ్రీరామ ఆలయంలో సీతారామ కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. సీతారాముల వారికి పురోహితులు భారద్వాజ స్వామిచే వేద మంత్రోచ్చరణల మధ్య మంగళ వాయిద్యాలు వాయిస్తూ కళ్యాణోత్సవాన్ని భక్తుల నడుమ జరిగింది స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

చిప్పగిరి : ప్రతి ఏటా శ్రీరామనవమి పండుగ వేడుకలను మండల కేంద్రమైన చిప్పగిరి తో పాటు మండల పరిధిలోని దౌల్తాపురం, కుందన గుర్తి, నంచర్ల, నేమకల్లు గ్రామాలతో పాటు ఆయా గ్రామాలలో శ్రీరా మ నవీన్ పండుగ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు.

100 ఎకరాలు ఉన్న ప్రసాదం లేకపోయే...

దౌల్తాపురం శ్రీ సీతారాముల దేవాలయమునకు సంబంధించి 100 ఎకరాలకు పైగా భూములు ఉన్నప్పటికీ శ్రీరామనవమి పండుగ వేడుకల సందర్భంగా వచ్చిన భక్తాదులకు స్వామి వారి ప్రసాదం ఏర్పాటు చేయకపోవడంతో గ్రామస్తులతో పాటు భక్తాదులు నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండోమెంట్ కి సంబంధించిన అధికారులు ఏ ఒక్కరు వేడుకులకు హాజరు కాకుండా గ్రామంలోనే ఒక వ్యక్తికి బాధ్యతలు అప్పగించడం వల్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా సీత సీతారాముల తలంబ్రాలు అనంతరం ప్రసాదం అందించలేదని వాగ్వాదానికి దిగిన సంఘటన చోటుచేసుకుంది. ఇలాంటి సంఘటనల వల్ల గ్రామానికి చెడ్డ పేరు వస్తుందని సీతారాముల స్వామి వారికి సంవత్సరమునకు పొలాలు ద్వారా దాదాపు రూ.10 లక్షల నుండి 12 లక్షలు దాకా ఆదాయము వస్తున్నప్పటికీ కనీస సౌకర్యాలు కరువయ్యాయని గ్రామస్తులు వాపోయారు. స్వామివారికి సంబంధించిన రథాన్ని గ్రామ వీధుల్లో ఊరేగించాలన్న ఎక్కడ కిందికి పడిపోతుందోనని భయం భయంతో వేడుకలను నిర్వహించుకోవలసిన దుస్థితి సీతారాముల వారికి ఏర్పడిందని గ్రామస్తులు వాపోయారు. సంబంధిత ఎండోమెంట్ అధికారులు సీతారాముల దేవాలయంపై శ్రద్ధ వహించి రథానికి మరమ్మతులు చేయాలని భక్తాదులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవలసిన బాధ్యత ఎండోమెంట్ అధికారులపై ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి గ్రామంలోని సీతారాముల దేవాలయం అభివృద్ధి కొరకు కృషి చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

కోసిగి : స్థానిక వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద గురువారం కోసిగి మండలంలోని వాల్మీకి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలను నిర్వహించారు.ముందుగా శ్రీరాముని చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. గోపాలచారి అర్చకుల ఆధ్వర్యంలో పంచామృతం , మహా మంగళ హారతులు వంటి ప్రత్యేక పూజలు చేసి శ్రీరామ నవమి యొక్క గొప్పతనాన్ని భక్తులకు చాటి చెప్పారు. శ్రీరాముని పుట్టినరోజు పట్టాభితుడైన వేడుక ఒకేరోజు కావడంతో శ్రీరాముని జన్మదిన వేడుకలు నిర్వహిస్తారన్నారు. ప్రతి ఒక్క మానవుడు శ్రీరాముని అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. శ్రీరామ నామ జపం చేయడం వల్ల ఇహలోక బాధలు తొలగి, పరలోక ప్రాప్తి కలుగు తుందన్నారు. శ్రీరాముడు మంచి గుణవంతుడుగా మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తిగా, రాజుగా మారి మానవ రూపంలో భూమిపై అవతరించిన గొప్ప నాయకుడన్నారు. ఇతిహాసాల్లో, గ్రంథాల్లో, ఉపనిషత్తుల్లో, వేదాల్లో రామరాజ్యానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. శ్రీరామనవమి నీ పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో వాల్మీకి సర్కిల్ నందు వాల్మీకి కులస్తులు ఘనంగా పూజలు నిర్వహించి, భక్తి భావం చాటారు. మండలంలో ఉన్న వాల్మీకి నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సి.బెళగల్ : సి బెలగల్ మండల పరిధిలోని కొత్తకోట, ముడుమాల, సంఘాల, బూరందొడ్డి, మారం దొడ్డి తదితర గ్రామాల్లో గురు వారం సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సీతారా ముల కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా మంగళ వాయిద్యాలు మంత్రోచ్చారణాలతో వేద పండితులు సీతారాముల కళ్యాణాన్నిఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగినటు వంటి సీతారాముల కళ్యాణోత్స వానికి గ్రామాల్లోని పిల్లలు పెద్దలు హాజరై తిలకించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

మద్దికేర రూరల్ : మండలంలో వివిధ సీతారాముల ఆలయాల్లో కొలువైన సీతారాముల వారికి కళ్యాణ మహోత్సవ పూజలు చేపట్టారు. మండల కేంద్రంలో రామస్వామి గుడి నందు సీతారామ కళ్యాణం నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా అంబేద్కర్ నగర్ నందు సీతారామునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన ఏర్పాటు చేసి సాయంత్రం స్వామివారి చిత్రపటంతో పూర వీధుల గుండా భాజా భజంత్రీలతో భజన బృందం వారిచే ఊరేగింపు నిర్వహించడం జరిగింది.

వైభవంగా పులికనుమ స్వామి రథోత్సవం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని హులికన్వి గ్రామంలో వెలసిన మంగరాయ స్వామి రథోత్సవం గురువారం అశేష భక్తవాహిణి నడుమ కన్నుల పండుగగా జరిగింది. ఉదయం స్వామివారికి ఆలయ పూజారి రాగప్ప స్వామి కుంకుమ అర్చన, ఆకు పూజ, బిల్వార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాపురం క్షేత్ర పీఠాదిపతులు బసలింగమ్మ అవ్వ స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంత్రం గ్రామ సర్పంచ్ చిన్న మహాదేవ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో స్వామి వారి రథోత్సవాన్ని పూలమాలలతో అలంకరించి, స్వామి వారి విగ్రహాన్ని రథోత్సవం పై అధిష్టించారు. మేళతాలతో అశేష భక్తివాహిణి నడుమ వైభవంగా రథోత్సవాన్ని మంగరాయ దేవాలయం నుంచి గ్రామ సమీపంలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం వరకు రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వాల్మీకి ప్రదర్శనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - దేవనకొండ : ఏప్రిల్ 2 న కర్నూలులో జరిగే వాల్మీకుల

మహాప్రదర్శనను జయప్రదం చేయాలని వీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ , ఉపాధ్యక్షులు కప్పట్రాళ్ల .మల్లికార్జున,రాష్ట్ర అధికార ప్రతినిధి రామ్‌భీంనాయుడు, జెడ్పిటిసి సభ్యులు రామకృష్ణ లు అన్నారు.గురువారం స్థానిక గెస్ట్ హౌస్ లో వాల్మీకుల మహా ప్రదర్శన కరపత్రాలను విడుదల చేశారు.వారు మాట్లాడుతూ అలుపెరగని ఉద్యమాలతో పాదయాత్రలో జగన్ వాల్మీకులకు ఇచ్చిన హామీ మేరకు ఈనెల 24 వ తేదీన వాల్మీకి, బోయ లను ఎస్టీలుగా గుర్తిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడంతో సీఎం జగన్మోహన్ రెడ్డికి ప్రతి వాల్మీకి ముద్దుబిడ్డలు కృతజ్ఞతలు తెలుపుతూ ఏప్రిల్ 2 వ తేదీన కర్నూలు జిల్లా పరిషత్ ప్రాంగణం నుండి గౌరి గోపాల్ హాస్పిటల్ ముందున్న వాల్మీకి మహర్షి విగ్రహం వరకు వేలాది మంది వాల్మీకులతో మహా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కర్నూలు ,నంద్యాల జిల్లాల వాల్మీకులు పార్టీలకు అతీతంగా తరలివచ్చి ప్రదర్శన జయప్రధం చేయాలన్నారు. వీఆర్పీఎస్ మండల నాయకులు కందనాతి రంగన్న, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, టైలర్ లక్ష్మన్న,మద్దిలేటి,వైసిపి మండల గౌరవ అధ్యక్షులు యూసుఫ్‌భాష,వైసిపికోకన్వీనర్‌కబీర్,శేఖర్,సేకన్న,సంజీవ,రాము,మహాలింగ, గిడ్డమ్మ, చెన్నప్ప, ముని రంగడు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - హొళగుంద : కర్నూల్ లో వచ్చే నెల రెండో తేదీన జరిగే సీఎం అభినందన సభకు జిల్లాలోని వాల్మీకి సోదరు వీఆర్పీఎస్ సంఘం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని రాష్ట్ర వాల్మీకి

రిజర్వేషన్ పోరాట సమితి కార్యదర్శి రామ్ భీమ్ నాయుడు విజ్ఞప్తి చేశారు. హొళగుందలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రాయలసీమలోని వాల్మీకి సోదరులను ఏకసభ్య కమిటీ ఏర్పాటు చేసి అసెంబ్లీలో తీర్మానించి వాల్మీకులకు అండగా నిలిచినందుకు వాల్మీకులు ఎంతో రుణపడి ఉన్నామని అన్నారు. మండల సింగల్ విండో అధ్యక్షుడు మల్లికార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ వాల్మీకుల పట్ల ఎంతో అభిమానం కనబరిచి అసెంబ్లీలో వాల్మీకులను ఎస్టిలో చేర్చడానికి తీర్మానించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం వారి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు గుమ్మనూరు నారాయణస్వామి వారి పోరాట ఫలితం, జిల్లా రాష్ట్రంలోని వాల్మీకుల పోరాట త్యాగాలతోనే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం జరిగిందని అన్నారు. సీఎం అభినందన సభకు జిల్లాలోని వాల్మీకి సోదరులు వర్గ విభేదాలను పక్కనపెట్టి పార్టీలకతీతంగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. అభినందన సభలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం భారీ ర్యాలీ కార్యక్రమం ఉంటుందని అన్నారు విలేకరుల సమావేశంలో వాల్మీకి సంఘం నాయకులు కుమారస్వామి ,హనుమప్ప,వెంకటేశు,దుర్గాప్ప,వెంకటేష్, కృష్ణప్ప, దొడ్డ బసప్ప, నాగప్ప, నాయుడు, కె. శంకరప్ప,సిద్దయ్య, మల్లయ్య, పాల్గొన్నారు.